ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని నల్గొండ పానగల్ చౌరస్తాలో ఉన్న భగీరథ సర్కిల్లో తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవం నిర్వహించారు. అనంతరం వనమహోత్సవం కింద వాటర్‌ట్రీ ట్‌మెంట్ ప్లాంట్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ డి.వెంకటేశ్వర్లు, టీజీఓ జిల్లా అధ్యక్షులు ఎండి. ముజీబుద్దీన్, టీఆర్‌డబ్లూఎస్ ఎస్ఈఏ అధ్యక్షులు మధు, నర్సింహ, సంపత్, రామకృష్ణ, ఏ. రవి, సంతోష్‌రెడ్డి, రమేష్, గోకుల్‌సాయి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శుక్రవారం | జూలై 12, 2024 | www.navatelangana.com

హర్షం వ్యక్తం చేస్తున్న నెర్మెట గ్రామస్తులు

- నవతెలంగాణ వార్తాకథనానికి స్పందన

నవతెలంగాణ-చండూరు



చండూరు మండల పరిధిలోని నెర్మెట గ్రామానికి విద్యార్థులు,ప్రజల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇటీవల వినతిపత్రం అందజేశారు. ఎట్టకేలకు ఆర్టీసీ అధికారులు స్పందించి ఆ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. ఈనెల 30న నవతెలంగాణ దినపత్రికలో 'పల్లె వెలుగు జాడేది' అనే శీర్షికకు ఆర్టీసీ అధికారులు స్పందించి, ఎట్టకేలకు ఆ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంతో ఆ గ్రామ ప్రజలు ఆర్టీసీ అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి దాతలు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వంతో పాటు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రయివేట్ వ్యక్తులు ముందుకు వచ్చినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం శిలార్మియాగూడెంగ్రామంలో కీర్తిశేషులు రామచంద్రారెడ్డి, భారతీల జ్ఞాపకార్థం నిర్మించిన లైబ్రరీ, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంతోపాటు, దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రత్యేకంగా



పేదలు పైకి వచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలోని యువత, రైతులు, మహిళలు, అన్ని వర్గాల వారు ప్రపంచం లో జరుగుతున్న విషయాలను తెలుసుకునేందుకు లైబ్రరీ నిర్మించడం, చిన్న పిల్లలకు పౌష్టికాహారం,విద్యను అందించేందుకు అంగన్వాడి భవనాన్ని నిర్మించడం, అలాగే గ్రామంలోని అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం అభినందనీ యమన్నారు. శిలార్‌మియాగూడెం గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడమే కాకుండా, వారం రోజుల్లో ఫౌండేషన్ వేస్తామని, అందుకు అవసరమైన స్థలం చూడాలని ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ పూర్తికి 2,200 కోట్ల రూపాయలను కేటాయించడమే కాకుండా, బడ్జెట్‌లో ఇబ్బందులు లేకుండా గ్రీన్ ఛానల్‌లో పెట్టించినట్లు తెలిపారు. అలాగే బ్రాహ్మణ వెల్లేముల పూర్తికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీల మేరకు త్వరలోనే ఇందిరమ్మ

ఎంపిక చేసిన లబ్దిదారులకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

- మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు సయ్యద్‌హాశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులకు వెంటనే స్వాధీనపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం దొడ్డి కొమురయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ పట్టణానికి 552 ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. డ్రయినేజీ, విద్యుత్, మంచినీటి సదుపాయం అంతర్గత రోడ్ల నిర్మాణం లేకపోవడంతో లబ్దిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసినప్పటికీ స్వాధీనంచేయడంలో విఫలమయిందని ఆరోపించారు. 2023 ఫిబ్రవరి 22న డ్రా ద్వారా ఎంపిక చేసి నేటికీ 17 నెలలు పూర్తయ్యాయన్నారు. కానీ లబ్దిదారులకు స్వాధీనపరచడంలో గత ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలైనా చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం అసంపూర్తిగా ఉండడం వలన ఉపయోగంలో లేక శిథిలావస్థకు చేరి ప్రజాధనం దుర్యోగం అవుతుందని విమర్శించారు. అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి విచారణ చేసి అర్హత కలిగిన పేదలను గుర్తించి వారి లో నుండి లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేశారన్నారు. ఆ లబ్దిదారులకు ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీనపర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల లబ్దిదారులతో కలిసి కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చండూరు

కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు గురువారం మున్సిపల్ కేంద్రంలో స్థానిక చౌరస్తాలో బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ,సముద్రాల వెంకటేశ్వర్లు, తాడిశెట్టి శ్రీధర్, మాధగోని నాగార్జున, ఓంకారం, శ్రీహరి, నకరికంటి లింగస్వామి, దూస గణేష్, భూతరాజు సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అధిక జనాభా అనార్థాలపై ప్రజలకు అవగాహన అవసరం

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద నుండి డీఎంహెచ్‌ఓ కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించి మాట్లాడారు.అధిక జనాభా వల్ల పేదరికం, నిరక్షరాస్యత, వనరుల లేమీ వంటివి ఏర్పడతాయని అన్నారు. సహజ వనరులు స్థిరంగా ఉంటాయన్నారు. ఉన్న వాటిని తక్కువ జనాభాతో సరైన విధంగా వినియోగించుకోవచ్చని, ఒకవేళ జనాభా ఎక్కువైనట్లయితే వనరులు సరిపోక పేదరికం, నిరక్షరాస్యత వంటివి పెరిగిపోతాయని పేర్కొన్నారు.అదే సమయంలో మానవుని జీవితంలో అన్ని విషయాలలో నాణ్యత అనేది తగ్గిపోతుందని చెప్పారు. జనాభాను నియంత్రిస్తే నిరుద్యోగం, పేదరికం వంటివి ఉండవని తెలిపారు. ప్రస్తుతం దేశంలో



చాలావరకు ఒకరు, ఇద్దరు పిల్లలతోనే సరిపెటు కుంటున్నారని, అందరూ కుటుంబనియంత్రణ పద్ధతులు పాటిస్తున్నప్పటికీ, ఈ విషయాన్ని ఇంకా మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. కుటుంబ నియంత్రణలో అనేక అధునాతన పద్ధతులు వచ్చాయని, వీటివల్ల తక్కువ రిస్క్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, డీఎల్‌ఓ హరికృష్ణ, డీఐఓ పద్మ, ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి అరుంధతి,పీఓడీటీ గీతావాణి, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాల్‌కు నివాళులర్పించిన దైద రవీందర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఈరుమల గోపాల్ ఇటీవల గుండెపోటుతో మరణించగా గురువారం దశదినకర్మలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్, నాగంపల్లి కిషోర్ ,రుద్రారం లక్ష్మయ్య, నాగేష్ ,గణేష్, మధు, స్వామి, శేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రానికి వీల్‌చైర్ బహూకరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణకేంద్రంలోని భవిత కేంద్రానికి గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గుండె బోయిన సైదులు, భువనగిరి జోన్ టు ప్రెసిడెంట్ వైబుచ్చిరెడ్డి ల సహకారంతో వీల్‌చైర్‌ను బహూ కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కమ్మలపెల్లి సత్యనారాయణ ఎడ్ల శ్రీశైలం, కసిరెడ్డి రాజు,భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు ఆవుల గీత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, సుధాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, సీఆర్పీలు ప్రవళిక ,జాన్ ఎమ్మార్సీ సిబ్బంది సరిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టాప్రా రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్‌లో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు టాప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్‌కార్డ్ పై ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు చేస్తారని, ఆరోగ్యశ్రీ కార్డు వున్న సాధారణ వ్యక్తులకు కూడా ఉచిత కంటి పరీక్షలు ఉచిత ఆపరేషన్లు చేసున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ కు ఎంపిక చేయబడిన వారిని నల్లగొండ నుండి హైదరాబాద్ కు ఆసుపత్రి యాజమాన్యం వారే వారి వాహనంలో ఉచితంగా తీసుకొని వెళ్లి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారని పేర్కొన్నారు. కావున విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీఇచ్చారు. మున్సిపల్ కార్మికులు తమ నాలుగు నెలలబకాయి వేతనాలు చెల్లించాలని జూలై ఒకటో తేదీనుంచి సమ్మె చేస్తుండగా ఎమ్మెల్యే హామీ మేరకుతొమ్మిదో తేదీన సమ్మె విరమించారు. వారి సమస్యలు తెలుసుకునేందుకు గురువారం ఆయన చండూరు గెస్ట్ హౌస్ కు వచ్చి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తమకు ఇంకా రెండు నెలల జీతాలు, తొమ్మిది నెలల పీఎఫ్ రావాలని కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మున్సిపల్ ఆదాయ, వ్యయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో ఆదాయాన్ని పెంచుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు ప్రతి నెల జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కార్మికులు సమ్మె చేయొద్దని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం



దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మణికరన్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, కోడి గిరిబాబు, కోడి శ్రీనివాసులు, మంచుకొండసంజయ్, నల్లగంటి మల్లేష్,పల్లె వెంకన్న, ఇరిగి రాజు, మేకల సాగర్‌రెడ్డి, మున్సిపల్ కార్మికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

2018 లోపు రైతు పంట రుణాలను కూడా మాఫీ చేయాలి

నవతెలంగాణ-చండూరు



తెలంగాణ రాష్ట్రంలో 2018 కన్నా ముందు ఉన్న రైతు పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. గురువారం చండూరులోని సీపీఐ కార్యాలయంలో బొల్గూరి నరసింహ అధ్యక్షతన నిర్వహించిన మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీతో పాటు, రైతు భరోసా ఎకరానికి రూ. 15000 ఇవ్వాలని కోరారు. నూతన రేషన్ కార్డులు, అర్హులైనన వారందరికీ కొత్త పెన్షన్స్, ఇందిరమ్మఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి మునుగోడు నియోజకవర్గానికి సాగు త్రాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు మండలంలో చిన్న నీటి వనరులైన బెండలమ్మ చెరువు, ఫెసిలేటి వాగు ఫీడర్ ఛానల్, వెల్మకన్న ఫీడర్ ఛానల్ లను పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జూలైలోగా పూర్తి చేయాలని, త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సమావేశంలోజిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బొల్గూరి నరసింహ, నలపరాజు రామలింగయ్య,ఆర్ అంజా చారి, తీర్పారి వెంకటేశ్వర్లు, గురిజా రామచంద్రం, మండల పార్టీ కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్, చాపల శ్రీను, ఈదుల భిక్షంరెడ్డి, సూదనబోయిన రమేశ్, పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, సూర్గి చలపతి, బూడిద సురేష్, బరిగెల వెంకటేష్, జగన్, రాజు, బొమ్మరబోయిన లాలు పాల్గొన్నారు.

బాలికల జట్టుకు జెర్సీల పంపిణీ



నవతెలంగాణ-నల్లగొండ

రేపటి నుండి మూడు రోజులపాటు మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలో జరగబోవు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్బాల్ టోర్నమెంట్లో పాల్గొనబో తున్న నల్గొండ జిల్లా జట్టు క్రీడాకారునులకు నల్గొండ పట్టణంలోని న్యూస్ పాఠశాల ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి గురువారం జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి క్రీడాప్రతిభను కనబరిచి జట్టును విజయకేతనం ఎగరవేయాలని తెలిపారు.ఈజెర్సీలను ఫుట్‌బాల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బందర్ ప్రసాద్ స్పాన్సర్ చేశారు. ఓరుగంటి రాములు జ్ఞాపకార్థం ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఓరుగంటి శ్రీనివాస్ భగవద్గీతను, స్టీల్ వాటర్ బాటిల్ అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారు ప్రసాద్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఓరుగంటి శ్రీనివాస్, ఫుట్‌బాల్ కోచులు బాధ్యులు కందగట్ల దాస్, సుమిత, హుస్సేన్, కర్నాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో రూ.2.7 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయను ప్రారంభించి మాట్లాడారు. సామాజికంగా ఆర్థికంగా వెనకబడిన వర్గాల బాలికలు చదువు మధ్యలో నిలిపివేయకుండా బాల్య వివాహాలను నిరోధించుటకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయినీలు తల్లిదండ్రుల నమ్మకాలకు అనుగుణంగా గుణాత్మకమైన విద్య అందించి బాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పాఠశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. పాఠశాల పాక్షిక ప్రహరీ గోడ, ఇతర సౌకర్యాలను మూడు మాసాలలో సమకూర్చుతామని హామీ ఇచ్చారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో కరుణాకర్, ఎం ఈ ఓ బాలాజీ నాయక్, స్థానిక నాయకులు పొదిలి శ్రీనివాస్, కూరాకుల చిన్న రామయ్య, బండి నాగేశ్వరరావు, బాలు నాయక్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, పాఠశాల ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కమిషనర్

నవతెలంగాణ-దేవరకొండ



ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి కోరారు. గురువారం దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ నివారణకు తీసుకోవలసిన చర్యలపై చేపట్టిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇండ్లలో నిల్వ వుండే నీటి కులాయిలు, టైర్లు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను వాడాలని, నూలు దుస్తులు ధరించడం వలన మనల్ని మనం రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కీర్తి, మునిసిపల్ మేనేజర్ ప్రశాంతి, సిబ్బంది నరేష్, రమేష్, వార్డు ఆఫీసర్లు, రవికుమార్, రమాకాంత్, వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా వర్కర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

ఉచితం వైద్య శిబిరం

నవతెలంగాణ-పెద్దవూర

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్ తెలిపారు. గురువారం మండలంలోని పెద్దగూడెం గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి మంచిస్పందన వచ్చినట్లు ఆయన వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, గుండె సబంధిత పరీక్షలు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కార్తీక్ రెడ్డి, సీహెచ్‌ఓ శ్రీనివాస్, ఎంఎల్ హెచ్ పీ శరణ్య, ఏఎన్ఎం ధనమ్మ,అంగన్వాడీ టీచర్ హేమలత, సుష్మ, హెచ్‌ఓడి సత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర



మండల పరిధిలోని పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్ ఉన్నతపాఠశాలలో ఇటీవల పదోన్నతి, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాలకు ఉత్తమ సేవలందించిన ప్రధానోపాధ్యాయులు చీదెళ్ల శ్రీనివాస్, పదోన్నతిపై వెల్మగూడెం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పాధ్యాయులు గుంటుక రమణారెడ్డి వెల్మగూడెం, తెలుగు ఉపాధ్యాయులు చింతమల్ల సుదర్శన్ పూటుకూరు, హిందీ ఉపాధ్యాయులు షేక్ గౌసోద్దీన్ రాజవరం బదిలీ పై వెళ్లారు. వీరికి పెద్దగూడెం జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి ఘనంగా సన్మానించారు.పెద్దవూర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మూల శేఖర్‌రెడ్డి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మారం రవీందర్, అశోక్,మధు, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, జంగాల అరుణ, చంద్రకళ, అరుణ ఉన్నారు.

మూసీని ఆధునీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-కేతెపల్లి

మూసీ ప్రాజెక్టును ఆధునీకరించాలని సీపీఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు డిమాండ్ చేశారు. కేతపల్లి మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టు అయిన మూసీ 4 టీఎంసీల నీటి సామర్థ్యంతో ఏర్పాటు చేయబడిందన్నారు.అది ఈరోజు సిల్టు పేరుకుపోయి రెండు టీఎంసీల నీటి సామర్థ్యానికి పరిమితమైందన్నారు. దీనివలన ఉమ్మడి నల్లగొండ జిల్లా నకిరేకల్ సూర్యాపేట నల్లగొండ మిర్యాలగూడ నాలుగు నియోజకవర్గ ప్రాంతాల రైతాంగానికి సాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైందన్నారు.సిల్టు పేరుకుపోవడం వలన నీటి సామర్థ్యం తగ్గి చివరి ఆయకట్టు రైతాంగానికి నీరు సరిపోయే విధంగా లేక రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.డిస్ట్రిబూటర్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో నీటి వృథా అవుతుందన్నారు. జాతీయ రహదారి నుండి కాసానగోడు 14వ నెంబరు డిస్ట్రిబూటర్ వరకు 20ఏండ్ల కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా నిర్మించబడిన బీటీ రోడ్డు నిరాదరణకు గురై గుంతలమయమైందన్నారు.14వ డిస్ట్రిబ్యూటర్ నుండి మూసి గురుకుల పాఠశాల వరకు ఐదు కిలోమీటర్లు ఉన్నటువంటి రోడ్డు కంపచెట్లు అల్లుకుపోయి ప్రజలు నడిచే విధంగా లేదన్నారు.మూసీ కుడికాలువ 65వ జాతీయరహదారి నుండి కాల్వ వెంట చివరి వరకు రైతులకు ఉపయోగపడే విధంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య మాజీ మండల కార్యదర్శి లక్కపాక రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు ఏళ్ల అశోక్‌రెడ్డి, కోట లింగయ్య, చెరుకు సత్తయ్య,వీరబోయిన సాదయ్య, కర్ర బాలయ్య,కూకుట్ల శోభన్,గుండగాని భాగ్యమ్మ పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర



ప్రజావాణి కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలో ప్రతి గురువారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కార్తీక్ రెడ్డి, శ్రీనివాస్, శరణ్య, ఏఎన్ఎం ధనమ్మ, అంగన్వాడీ టీచర్ హేమలత, సుష్మ, సత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా సహాయం చేసి వారి కుటుంబాలకు పగడాల సైదులు అండగా నిలిచాడు. గురువారం మండల కేంద్రానికి చెందిన వన్నెకంటి ముసలయ్య భార్య సరోజనమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆయన వారి కుటుంబీకులను పరామర్శించి పదివేల ఆర్థిక సాయం చేశాడు. అదేవిధంగా కొద్ది రోజుల క్రితం దాసరి ఇద్దయ్య తల్లి ఎల్లమ్మ అనారోగ్యతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల తిరిగి ముత్తయ్యకు ప్రమాదవశాత్తు కాలు విరగటంతో బాధితున్ని పరామర్శించి వైద్య చికిత్సల నిమిత్తం ఐదువేల అందజేశాడు. కార్యక్రమంలో ఆయన వెంట పగడాల అన్వేష్, ఇరిగి రవి, గూడూరు వెంకటయ్య, శ్రీనివాస్, దాసరి మహేష్ ఉన్నారు.

పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పట్టణ పారిశుధ్య కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక ఏరియా ఆసుపత్రి నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ అని ప్రతి ఒక్క మిర్యాలగూడ వాసి గర్వంగా చెప్పుకునే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలన్నారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యాన బారిన పడే అవకాశం ఉన్నందున డ్రైనేజీలను పారిశుధ్య ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించి మిర్యాలగూడను పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలన్నారు.రాష్ట్రంలోనే మిర్యాలగూడ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అందుకు ప్రజల సహకారం కూడా చాలా అవసరమన్నారు.



మిర్యాలగూడ నియోజకవర్గాన్ని పారిశుద్ధ్యంలో, విద్యలో, వైద్యంలో ముందుండేలా చూడా లన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, మున్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కేంద్రంలో కేసారం, కుసుమ వారి గూడెం దగ్గర గత ప్రభుత్వం కట్టిన రెండు పడకల గదుల ఇండ్లను లబ్ధిదారులకు త్వరగా అందించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్‌కి పలు డిమాండ్లతో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వం కట్టించిన ఇండ్లు మూడేళ్లు అవుతున్నా ఇంతవరకు లబ్ధిదారులకు అందించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ నవీన్ పాషా తదితరులు పాల్గొన్నవారు.

స్త్రీలపై జరుగుతున్న దాడులను ఖండించాలి

నవతెలంగాణ-నూతనకల్



దేశంలో స్త్రీలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సభ్యత్వాలను నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశంలో స్త్రీలు అభద్రతా భావానికి గురవుతున్నారని మోడీ ప్రభుత్వ కాలంలో మరింతగా పెరిగిందని అన్నారు. స్త్రీలు సమాజంలో ఆత్మగౌరవంతో బతకాల్సిన పరిస్థితిని నేలకొల్పాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు పులుసు సుజాత, కూసు జయసుధ, మున్న మమత, ఉప్పుల రామతారా, మున్న వెంకమ్మ, మున్న సుగుణమ్మ, గుండేబోయిన స్వరూప, మున్న అనిత, సోమమ్మ, ఉప్పుల పద్మ, పులుసు చిన్న సుజాత, పులుసు మమత పాల్గొన్నారు.

సర్వే నెం. 126లో.. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- ఇప్పటికే వివాదాస్పదంగా మారిన స్థలం
- ప్రభుత్వ స్థలానికి కంచె ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్ర పరిధిలో గల కుడకుడాలోని 126వ సర్వే నెంబర్ భూమిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ప్రధాన రహదారి పక్కనే అనుమతులకు విరుద్ధంగా వెలుస్తున్నా.. నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటం తోనే నిబంధనలను ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కుడ కుడాకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే కోమటి కుంట నుండి నూతనంగా ఏర్పడిన కలెక్టరేట్‌కు వెళ్లే రహదారికి అనుకోని ఉన్న పల్లెప్రకృతి వనం ఎదురుగా ఉన్న 126 సర్వే నెంబర్‌కు చెందిన గుట్ట ప్రాంతంలో వరుసగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. కానీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కాగా ఇక్కడి అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ భూమితో పాటు ఇతరుల భూములను కూడా ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టడం గమన్హారం. కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో కనిపించే విధంగానే నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలావుండగా ఇదే



సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా రిజిస్ట్రేషన్లు కావడం గమనార్హం. వీటికి ఆనాడు జిల్లా స్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి అధికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం నడిచినట్లు ప్రచారం సాగుతోంది. ఇక్కడ బీఆర్‌యస్ నాయకులకు, కొందరు జర్నలిస్టులకు నిబంధనలకు విరుద్ధంగా వందలాది గజాల స్థలం కేటాయించడం ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన విషయం తెల్సిందే. అదేవిధంగా దీనికి మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లు కేటాయించడం విస్తుగొలిపే విషయం. నిరుపేదలకు చెందాల్సిన స్థలాన్ని అనర్హులకు ఆనాడు అధికారులు అప్పనంగా కేటాయించారు. అదీగాక 58, 59 జీవోకు విరుద్ధంగా స్థలంలో ఇండ్ల నిర్మాణం లేక పోయినా వున్నట్లుగా వాటికి ఇంటి నెంబర్లు కేటాయిస్తూ మార్ఫింగ్ ఫోటోలు పెట్టి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. దీంతో కోట్లాది రూపాయల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. దీంతో ఈ సర్వే నెంబర్‌లో నిబంధనలకు విరుద్ధంగా స్థలాల కేటాయింపు జరగడం.. కొందరేమో అక్రమంగా ఇండ్లను బాహాటంగా నిర్మించుకుంటున్నారు. ఈ సర్వే నెంబర్‌పై కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నారు. కానీ దీనిపై ఇంకా నేటికి కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఈ రకంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న వీటిపై అధికారులు స్పందించక పోవడం అన్యాయమని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠినచర్యలు: చివ్వెంల తహశీల్దార్ కృష్ణయ్య

ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా సర్వే నెంబర్ 126భూమిలో ఇండ్ల నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇందులో ఎక్స్ సర్వీస్ మెన్‌కు మాత్రమే నిబంధనల మేరకు స్థలం కేటాయింపు జరిగింది. నిర్మాణాలపై విచారణ జరుపుతాం.

జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి, అన్నారం గ్రామాలలో ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన సమయం కాన్పుల మధ్య దూరం తల్లి బిడ్డల శ్రేయస్కరం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం పాటిస్తారని నానాటికి పెరిగిపోతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తాత్కాలిక పద్ధతుల (ఐయుసిడి చాయ పిల్స్, ఎమర్జెన్సీ పిల్స్, నిరోధ్, ఓరల్ పిల్స్, అంతర ఇంజెక్షన్) ద్వారా సహజ పద్ధతుల ద్వారా, శాశ్వత పద్ధతుల ద్వారా మహిళలకు (ట్యూబెక్టమీ, డిపిఎల్) పురుషులకు (వ్యాసెక్టమీ) కుటుంబ నియంత్రణ పాటించాలని ప్రజలను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేద్రాల్లో, ఆరోగ్య సిబ్బంది వద్ద ఉచితంగా దొరికే తాత్కాలిక పద్ధతిని సద్వినియోగం చేసుకోవాలని, శాశ్వత పద్ధతి ద్వారా కుటుంబ నియంత్రణ పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సునితరాణి, రేణుక, లక్ష్మయ్య, దేవేందర్, నరేందర్, సోమయ్య హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమయ్య, నరసింహా చారి, యాదగిరి ఏఎన్ఎంలు రజిత, నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు పద్మ, లీలమ్మ పాల్గొన్నారు.

కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

నవతెలంగాణ-తుంగతుర్తి

దౌర్జన్యంగా ఎటువంటి కారణం లేకుండా న్యాయవాది రవికుమార్‌పై ఏఎస్ఐ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కోర్టు విధులను బహిష్కరించి మాట్లాడుతూ హైకోర్టు నుండి యాంటీస్పేటరి బేలు తీసుకున్న వ్యక్తి షురిటీస్ ప్రొడ్యూస్ చేద్దామని వెళ్లిన జూనియర్ న్యాయవాది రవికుమార్‌పై సిద్దిపేట పియస్ ఏఎస్ఐ దాడి చేయడాన్ని ఖండించారు. కొత్త చట్టాలు వచ్చిన తరుణంలో పోలీసులు న్యాయవాదులపై దాడులు పెరిగాయని అన్నారు. అకారణంగా దాడి చేసిన ఏఎస్ఐ తక్షణమే సస్పెండ్ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదిపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రమావత్ ఫుల్ సింగ్ నాయక్, న్యాయవాదులు రణధీర్, ప్రతాప్, రాజారాం, అనిల్ కుమార్, చంద్రమౌళి, నాగరాజు, వేణురాజ్ పాల్గొన్నారు.

ఫీజులు చెల్లించకపోతే రాష్ట్రమంతా ఆందోళనలు

- పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చందర్ రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్రమంతా ఆందోళన చేస్తామని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చందర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని శ్రీవిద్య జూనియర్ కాలేజీలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, స్వాగత కరపత్రం ఆవిష్కరణ చేసి మాట్లాడారు. గత కేసీఆర్ పాలనలో విద్యార్థులు గోస పడ్డారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు వేణు ఉదయ్ నాగరాజు,జోర్రిగాల వెంకన్న, కార్తీక్, సంతోష్, సైదమ్మ, సుజాత, జేరిన, రోజ, మంజుల, రమణి, సురేష్, రవికాంత్, బండారు వెంకన్న పాల్గొన్నారు.

మహిళల రక్షణకు గృహహింస చట్టం

నవతెలంగాణ-మఠంపల్లి



మహిళల రక్షణ కొరకు గృహహింస చట్టం రూపొందించబడినదని దానిని వినియోగించుకొని మహిళలు తగు న్యాయం పొందవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని చౌటపల్లిలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులు ఉద్దేశించి మాట్లాడారు. సాధారణంగా ఒక చట్టం ప్రకారంగా ఒక ప్రయోజనమే పొందవలసి ఉంటుందని కానీ గృహహింస చట్టం ప్రకారం అనేక రకాలైన ప్రయోజనాలను పొంద



డానికి మహిళలకు అవకాశం కల్పించారన్నారు. మహిళలను గృహహింసకు గురి చేసినట్లయితే వారు గృహహింస చట్టం ప్రకారం న్యాయస్థానంలో సంబంధితులపై ఫిర్యాదు చేయవచ్చునన్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, హుజూర్ నగర్ సి ఐ చరమందరాజు, తహసిల్దార్ మంగమ్మ తదితరులు వివిధ చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, శంకర్ నాయక్, సురేష్ నాయక్, రామ లక్ష్మారెడ్డి, మోహన్ పంచాయతీ కార్యదర్శి లలిత పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చైర్‌పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి అన్నారు. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సర్వసభ్య సమావేశం మార్కెట్ చైర్మెన్ అధ్యక్షతన గురువారం మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో రైతు విశ్రాంతి భవనం పునరుద్ధరణ, మార్కెట్ యార్డులో నీటి వసతి, గోదాముల పునరుద్ధరణ, చిల్లేపల్లి చెక్ పోస్ట్ పునర్ నిర్మించాలని పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ ప్రతిపాదనలు నల్లగొండ డిఇకి పంపారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, డైరెక్టర్లు కొడాలి పట్టయ్య, యలంచెర్వు బాల్ రెడ్డి, షైక్ బాలా సైదా, నల్లమల్ల రాకేష్, మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసూధన్ రెడ్డి, అందె రామకృష్ణ, పడిగపాటి సైదిరెడ్డి, దండ సంజీవ రెడ్డి, పొలిశెట్టి వినయ్ కుమార్,గుమ్మడెల్లి సోమయ్య, మార్కెట్ కార్యదర్శి టి.సన్నీ, సూపర్వైజర్ డి.అనిల్ పాల్గొన్నారు.

ఎంహెచ్ఆర్‌డీ స్కాలర్‌షిప్స్‌కు మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మానవ వనరుల అభివృద్ధి శాఖ స్కాలర్ షిప్‌కు మండల మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థినిలు చల్లా కళ్యాణి, కన్నెబోయిన మమతలు ఎంపికైనట్లు గురువారం ప్రిన్సిపల్ వేముల బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్‌లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ స్కాలర్షిప్‌కు ఎంపిక చేస్తారని తెలియజేశారు. ఇందులో ఎంపికైన విద్యార్థికి రూ.70,000 ఇస్తారని వాటిని డిగ్రీలో ప్రతి ఏడాదికి రూ.10000 మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ప్రతీ ఏడాదికి రూ:20000 చొప్పున స్కాలర్షిప్‌గా అందజేస్తారని తెలిపారు.

విద్యతోనే సమాన అవకాశాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

చదువుతోనే విద్యార్థులకు సమాన అవకాశాలు, గౌరవం లభిస్తుందని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్, ఇమాంపేట బాలికల వసతి గృహానికి విద్యార్థులకు పరుపులు, బెడ్ షీట్లలను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు సంపూర్ణ విద్య ద్వారానే దేశంలోని అత్యున్నత పదవులకు అవకాశాలు లభిస్తాయని, ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. రూ.70 లక్షలతో గదుల నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు, నీటీ ట్యాంకర్లను, కుళాయిలను ఏర్పాటు చేయించారు. దాతలు పాఠశాలకు ఏమైనా బహుమానం చేయాలంటే ఫ్యాన్లు,ట్యూబ్ లైట్లు, ఫర్నిచర్ సహాయం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కాసరాబాద అపూర్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి పాఠశాల స్థితిగతులను చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టు శీను,షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్, ధర్మ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినా విద్యార్థుల గోడు మారలేదు

- పెండింగ్ స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వాలు మారినా విద్యార్థుల గోడు మారలేదని వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.8,214.57 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కోర్టు చౌరస్తాలో యస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు, మెస్ కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది స్కాలర్షిప్ కోసం అప్లై చేసుకుంటున్నారని, వీరికి సంవత్సరానికి మూడు వేల కోట్ల అవసరమవుతాయని తెలిపారు. కాగా 2019 నుండి ఇప్పటివరకు 8,214.57 కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఆందోళన చేసినప్పుడు ప్రభుత్వం టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదన్నారు. ప్రైవేట్ యజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వటం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరి ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవ లంబిస్తుందన్నారు. అసెంబ్లీ సమావేశాల నాటికి విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో లక్షలాదిమంది విద్యార్థులతో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు యాతాకుల ప్రవీణ్, వినయ్, రవి, గోపి, మధు, అరుణ్, అజయ్,భార్గవి ,అరుణ, స్వప్న, గీతిక, స్పందన, సౌజన్య, గౌతమి పాల్గొన్నారు.

ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు భరోసా కింద ఖరీఫ్ సీజనల్లో మొదటి విడత రూ.7,500 రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. హుజూర్‌నగర్ మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం తంగెళ్ల వెంకటచంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పల్లె వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7నెలలవుతున్నా.. విధి విధానాల పేరిట రైతుల ఖాతాలో జమ చేయాల్సిన రైతు భరోసా డబ్బులను జాప్యం చేయడం అన్యాయమని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మేళ్లచెర్వు మండల కార్యదర్శి వట్టపు సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను, పాశం వెంకట్ నారాయణ, మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య మీగడ రాములు, చందాల బిక్షం, పిన్నపురెడ్డి, వెంకటరెడ్డి, వెంకటయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- రుణ మంజూరులో బ్యాంకులు పోటీ పడాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్‌డిఎం సిహెచ్ బాపూజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంక్ అధికారులు అర్హులైన రుణ లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించాలని ఎక్కడకూడా అలసత్యం చేయరాదని సూచించారు. ముఖ్యంగా జిల్లా అంతట లిట్రాసి క్యాంపులు చేపట్టి రైతులకు బ్యాంక్ రుణాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు ఇప్పటివరకు 526 కోట్లకు పైగా వారి ఆర్థిక స్వావలంబన దిశగా రుణాలు అందచేసి జిల్లాను ముందుంచాని తెలిపారు. జిల్లాలో 2500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందని ఆదిశగా రైతులను ప్రోత్సహించనున్నట్లు





తెలిపారు. అనంతరం 2024-25 సంవత్సరానికి వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని ఎల్‌డిఎం. బాపూజీ, జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ సాయి తేజ, ఎస్‌బిఐ ఏజిఎం. ఉపేందర్ భాస్కర్, నాబార్డ్ జి.ఎం. సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏ.జి.ఎం. విజయ భాస్కర్, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, ఏడిఏ శ్రీధర్ రెడ్డి, జి.ఎం. పరిశ్రమలు సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య జగదీశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు..

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, షిఫ్టుల వారీగా విధులు కేటాయించి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు సాండ్ కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఇసుక వాహనాలను చెక్ పోస్ట్ ల వద్ద కూడా పరిశీలించాలని కలెక్టర్ పేరుకున్నారు. ప్రభుత్వంతో చేపడుతున్న నిర్మాణాలకు అభివృద్ధి పథకాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ తెలిపారు. జాజిరెడ్డిగూడెం వద్ద గల మూసి సబ్ మేర్జ్ వద్ద ప్రభుత్వ ఇసుక రీచ్ నుండి ఖమ్మంలో జరుగుతున్న మున్నేరు ప్రాజెక్ట్‌కు 20,000 ఏంటిఎస్ లకు సీనరేజ్ ప్రభుత్వానికి కట్టి ఇసుకను ప్రాజెక్టు నిర్మాణానికి రవాణ చేసారని, , అలాగే శివన్నగూడెం ప్రాజెక్టులకు7,500 ఏం టి ఎస్ లకు సినరేజ్ కట్టి ప్రాజెక్టు పనులకు ఇసుక రవాణా జరిగిందని అన్ని వాహనాలకు జీపిఎస్ ట్రాకింగ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని జాజిరెడ్డిగూడెం నుండి ప్రాజెక్ట్ పనులకు ఇసుక రవాణా జరుగుతుందని ఇక్కడి నుండి ఇసుక రవాణా తీసుకుని వెళ్తున్న వాహనాలన్నిటికీ జిపిఎస్ ట్యాగ్ ద్వారా పరిశీలించాలని టీజీఎండిసి అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఇస్కరీచ్ల వద్ద అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు పరివేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్నేరు ప్రాజెక్టు, శివన్న గూడెం ప్రాజెక్టుకు వెళుతున్న ఇసుక వాహనాల యొక్క రిపోర్టును ప్రతివారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డిఓ వేణుమాధవ్ జాజిరెడ్డిగూడెం తాసిల్దార్ శ్రీనివాసరావు టీజీఎండిసి ఎల్ఐసి మైపాల్ రెడ్డి మైనింగ్ అధికారి విజయరామరాజు ఇరిగేషన్ ఈ ఈ లక్ష్మారెడ్డి చంద్రశేఖర్ గ్రౌండ్ వాటర్ డి డి సుధాకర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక రంగానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పర్యాటక రంగానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం పర్యాటక రంగాల అభివృద్ధితో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలోని పర్యటకాభివృద్ధి పై జిల్లా కలెక్టర్ తో ఈ సందర్భంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, వార్డు కౌన్సిలర్ షఫీ ఉల్లా, నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్, లింగా నాయక్, వెలుగు వెంకన్న, వార్డు కౌన్సలర్లు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్‌లో షిరిడి సాయిబాబా సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు గాయం నర్సిరెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులో మరణించారు ఆయన చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుక్క డప్పు రామ్మోహన్ రావు గజ్జి ప్రభాకర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాయి సమాజం అధ్యక్షుడు త్రిపుర మాల అంజయ్య జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము కోశాధికారి తోడుకునూరి శేఖర్ కొత్త శ్రీనివాస్ కే స్వామి వెంకట్ గుర్రం రమ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిళ్లు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బెంగళూరుకు చెందిన న్యూక్లిఐ ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె పూర్వ విద్యార్థి అయిన షేక్ బాషా స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు ,, పెన్నులు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లంశట్ల లచ్చయ్య, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎల్.గోపయ్య, కె ఆర్ శ్యాంసుందర్రావు, కె.యాదయ్య ఎస్.అనిల్ కుమార్, కె.సైదులు, సిబ్బంది వి నవీన్ కుమార్, ఎస్ కె .బాబా, జె.నాగమణి, గ్రామ యువకులు వై.ప్రవీణ్ కుమార్, ఎ.రమేష్, పి.రాంబాబు, పి.అజయ్ పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభా అనేది దేశం యొక్క అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని దీనివల్ల అనేక రకాల దుష్పరిమాణాలు జరుగుతాయని, ప్రతి ఒక్కరు జనాభా నియంత్రణను తప్పకుండా పాటించి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికార షేక్ యూసుఫ్, క్లబ్ సభ్యులు కందిబండ శ్రీనివాసరావు, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, లాయర్ విశ్వనాథ్, చిలక రాజు శ్రీనివాస్, బాలేన సైదులు పాల్గొన్నారు.

ఆలయం భూముల కౌలువేలం వాయిదా

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట ఎమ్మార్వో ఆఫీసు సమీపంలోని శ్రీవిశ్వనాథ స్వామి ఆలయానికి స్థానిక సీతారామ పురంలో వున్న రెండెకరాల 37 గుంటల భూమి కౌలుకు గురువారం ఉదయం 10.30 కు వేలం పాట నిర్వహించగా రైతులెవ్వరూ హాజరు కాలేదు. వేలంపాట కోసం 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించవలసి వుండగా ఎవ్వరూ ముందుకు రాలేదు. ఈ సందర్భంగా వేలంపాటను జూలై నెల 18వ తేదికి వాయిదా వేస్తున్నట్లు నల్గొండ డివిజన్ దేవాలయాల ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఆలయ ఈఓ లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్రశర్మ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు గురువారం ఆత్మకూరు పోలీసులు పట్టుకున్నారు. మోతే మండలం కూడలి నుండి చివ్వెంలకు ఇసుక తరలిస్తుండగా తుమ్మల పెన్ పహాడ్ వద్ద పట్టుకుని అట్టి డ్రైవింగ్ చేస్తున్న ఓనర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

చెరువుకట్ట పరిశీలన



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలోని మల్లెవారి చెరువు కట్ట వెడల్పును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల తాజా మాజీ సర్పంచ్ ఎల్లాంల శాలిని జంగయ్యయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమాత్‌పల్లి గ్రామం నుంచి శ్రీ పూర్ణగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వెళ్లే దారి అనగా మల్లెవారి చెరువు కట్ట వెడల్పు కోసం ఎస్టిమేషన్ వేసేందుకు ఐబీ ఏఈ భువనగిరి, పంచాయతీ కార్యదర్శి, ఐబీ కార్యాలయ సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లాంల వెంకటేశయాదవ్, నాగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

14,15వ ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా,వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 14, 15వ తేదీలలో బోనగిరిలో యాదాద్రి భువనగిరి ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల నరేష్ కోరారు. ఆలేరు మండలకేంద్రంలో గురువారం శిక్షణా తరగతులు విజయవంతం చేయాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్,చింతకింది మల్లికార్జున్, విద్యార్థులు మద్దెల సాయి,కిరణ్,సంపత్,చరణ్,విద్యా చరణ్,వెంకటేష్,భాస్కర్ పాల్గొన్నారు.

కురుమ సంఘం చీమలకొండూరు గ్రామకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చీమలకొండూరు గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీని గురువారం నిర్వహించగా నూతన అధ్యక్షులుగా చిన్నం శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా శీల పాండు, ప్రధాన కార్యదర్శిగా మంగ నవీన్, కోశాధికారిగా కరికి మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా శీల పర్వతాలు, మంగ శ్రీశైలం, యగ్గే కొమరయ్య, నారి శ్రీశైలం, కర్రె కరుణాకర్, మంగ స్వామి, మంగపరుశరాం, షెల్డెన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ కుల పెద్దలు,సభ్యులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మాజీ మంత్రి, ఆలేరు మాజీ శాసనసభ్యులు, మోత్కుపల్లి నర్సింహులు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.శాలువాతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్,10వ వార్డు కౌన్సిలర్ కందుల శ్రీకాంత్,పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, జూకంటి ఉప్పలయ్య(దేవుడు)జూకంటి ఉప్పలయ్య,కందుల బాబు,గిరిరాజు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీతో పాటు కొత్త రుణాలు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రుణమాఫీతో పాటు కొత్త రుణాలు అందజేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ కోరారు.ఆలేరు మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం మండల కార్యదర్శి చౌడ బోయిన కనకయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయాలని, రైతులకు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ సమావేశంలో కార్యక్రమంలో పరుశరాములు, గ్యాస్ కిష్టయ్య, కిట్టు, తెడ్డు అంజనేయులు, గుత్తిపాముల శ్రీనివాసరాజు, అంజనేయులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గం.ల నుండి 12 గం.ల వరకు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం కోసం డయల్ యువర్ చైర్మెన్ కార్యక్రమాన్ని నిర్వహించామని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారని తెలిపారు. డయల్ యువర్ చైర్మన్ ప్రోగ్రాంలో ముఖ్యంగా పారిశుధ్యం, నీటి సరఫరా, వీది దీపాలు,సీసీ రోడ్లు, మురికి కాలువ నిర్మాణాలకు, కోతులు, కుక్కల బెడద వంటి తదితర సమస్యలు వచ్చాయని తెలియజేశారు. వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమం వచ్చే వారం నుండి ప్రతి మంగళవారమూ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజులరెడ్డి అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నగరిగారి ప్రీతం పదవి స్వీకరణోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరిగారి ప్రీతం పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఎస్సీ విభాగం నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదులోని సంక్షేమభవన్‌లో జరుగుతున్నందున జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్,భువనగిరి మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, వెంకటేష్ ,మహేష్, యాదగిరి, పాల్గొన్నారు.

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలపై, నిరుద్యోగుల సమస్యలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ గురువారం పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో సిద్దేశ్వర్, మహేష్ ఉన్నారు.

మానవత్వం చాటుకున్న బాల్యమిత్రులు

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవతగతి వరకు చదువుకున్న,1999-2000 బ్యాచ్ ఎస్ఎస్‌సీ స్టూడెంట్స్ తన స్నేహితుని కూతురు వివాహానికి ఆర్థికసాయం అందచేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.తుర్కపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామమానికి చెందిన కోట సురేష్(సూరి)తమతో కలిసి పదవతగతి వరకు చదువుకున్నాడని,15ఏండ్ల కింద ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్‌లో మరణించడం జరిగిందని,ఆ తర్వాత అతని భార్య కూడా చనిపోయిందని మృతుని స్నేహితులు తెలిపారు.కాగా నేడు వివాహం జరుపుకున్న తన స్నేహితుని కూతురు కోట శ్రావణి వివాహానికి తమ వంతు సహాయంగా పూర్వస్నేహితులు రూ.40వేల విలువ గల బంగారాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు షేక్ బూరాన్,ఏ అంజనేయులు, గోనె మధు,కే ఉపేంద్రాచారి, ఎస్.రఘు, కె.లక్ష్మీనారాయణ, జె.శ్రీను,బాలరాజు,ఎ.శ్రీనివాస్,బి.రవి, ఎండిఅష్పక్,పి జహంగీర్, సైదులు,బి.రవీందర్, డి.శ్రీనివాస్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గురువారం నిలిచిపోయింది. సర్వర్ డౌన్ కావడం వల్లే ఈ సమస్య తలెత్తినట్లు అధికారులు చెబుతున్నారు.దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద రిజిస్ట్రేషన్లు జరగక ప్రజలు తీవ్రఅవస్థలు పడుతున్నారు. గంటల తరబడి కార్యాలయాల వద్దే పడిగాపులు కాస్తున్నారు.సర్వర్ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ల్యాండ్ కు సంబంధించి ఆధార్‌కార్డు అప్డేట్ కొట్టేటప్పుడు ఓటీపీ వస్తుంది కానీ సర్వర్ తీసుకోకపోవడం, సర్వర్ డౌన్, సర్వర్ ఎర్రర్ అని రావడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి.

సకాలంలో రైళ్లు రాకపోయే .. ప్రయాణికుల ఇబ్బందులు తప్పదాయే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం నుండి నిత్యం వివిధ పనుల నిమిత్తం, ఉపాధి కొరకు వేల సంఖ్యలో యువకులు, మహిళలు,విద్యార్థులు కాకతీయ, పుష్పుల్, భాగ్యనగర్ ఇతర రైళ్ల ద్వారా నిత్యం ప్రయాణిస్తుంటారు.చర్లపల్లి పారిశ్రామిక వాడకు వేల సంఖ్యలో వివిధ పనులు సెంట్రింగ్, పెయింటింగ్, వడ్రంగి వివిధ రకాల మార్కెటింగ్ పనులు చేసేందుకు కార్మికులు వెళ్తుంటారు. సకాలంలో రైళ్లు రాకపోవడంతో పనుల కొరకు బస్సులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు.వ్యయప్రయాసలకోర్చి పనులకు సకాలంలో అందలేకపోతున్నామని చెబుతున్నారు. సకాలంలో రైళ్లను నడపాలని కోరుతూ రైల్వే అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని చెబుతున్నారు.ఆలేరు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గతంలోనే పలు రైళ్లు ఆపాలని కోరుతూ సికింద్రాబాద్ జీఎం స్థాయి అధికారులకు నేతి పత్రాలు అందజేసినప్పటికీ ఆచరణలో మాత్రం పలు రైల్లు రావడంలేదని వాపోతున్నారు. అఖిలపక్ష కమిటీ సభ్యులు పద్మావతి ఎక్స్‌ప్రెస్, సింహపురి, దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరుతూ, ప్రజలు , ప్రయాణికుల సమస్యలు వివరిస్తూ, పార్లమెంటు సభ్యులకు, కేంద్ర మంత్రులకు అందజేసిన ప్పటికీ రైళ్ల హాల్టింగ్ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు.స్థానికంగా ప్రయాణికుల కోరిక మేరకు రైళ్లు ఆపాలని పలువురు నిత్యం ప్రయాణించే వారు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు .



వారాంతపు సెలవులు ఇవ్వాలి

- అధికారుల వేధింపులు ఆపాలి
- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి పాండు



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దాసరి పాండు డిమాండ్ చేశారు.గురువారం సీఐటీయూ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భువనగిరిలో ఉన్న మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని గత ప్రభుత్వ ఆయాంలో మున్సిపల్ కాంటాక్ట్‌లకు కాంట్రాక్టు వర్కర్స్‌కు కనీస వేతనం చెల్లించాలని ,పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని కోరారు.కార్మిక చట్టాలైన ఈఎస్ఐ పీఎఫ్ వారాంతపు సెలవులు ఇవ్వాలని కోరారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి వందరోజులవుతున్నా పరిష్కరించడం లేదని విమర్శించారు. జీవో నెంబర్ 60, 61 ప్రకారంగా కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని కోరారు. నెలవారీగా పనిచేసిన వేతనం కట్ చేస్తున్నారని అధికారులకు అనుకూలంగా ఉన్న కార్మికులకు ఒకరకంగా ఇతర కార్మికుల ఒకరకంగా ఉండేటట్లు జవాన్లు, ఎస్సైలు వ్యవహరిస్తున్నారన్నారు.పండుగ సెలవులు ఇవ్వాలనికోరారు. ఒక పూట పని చేయించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ పీఎఫ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఉదరి రామచందర్, లక్ష్మీనారాయణ, బట్టు కొండయ్య, రవి, రాములు, యాదగిరి, రాజయ్య, నర్సింహ, శ్రీధర్, నరేష్, శ్రీను, వరమ్మ, సునీత,రేణుక, అనిత,సుశీల, శ్యామల, రాణి, కిష్టమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ శిక్షణాకేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డీజీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో 9 నెలల శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్ల శిక్షణా కేంద్రాన్ని ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి ట్రైనింగ్ అడిషనల్ డీజీ అభిలాష బిస్త్ గురువారం సందర్శించారు. శిక్షణాకేంద్రంలోని అభ్యర్థుల అవుట్‌డోర్, ఇండోర్ తరగతులనిర్వహణ, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, బ్యారెక్స్, భోజనశాల, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్ తో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది నెలల పాటు కొనసాగే శిక్షణలో ఇండోర్, ఔట్‌డోర్ శిక్షకులు నేర్పే ప్రతి అంశాన్ని క్రమశిక్షణతో నేర్చుకుని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ బేసిక్ ట్రైనింగ్ లో నేర్చుకున్న ప్రతి అంశాలు సర్వీసు మొత్తనికి దోహదపడ్తాయన్నారు.తొమ్మిది నెలల పాటు కొనసాగుతున్న ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది అప్పగించిన బాధ్యతలను క్రమ శిక్షణతో నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచిపేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డీటీసీ వైస్ ప్రిన్సిపాల్, డీఎస్పీ విఠల్‌రెడ్డి, చీఫ్ డ్రిల్ ఇన్‌స్ట్రక్టర్ ఆర్ఐ. హరిబాబు, ఎస్సైలు క్రాంతికుమార్, బాబు, శ్రీనివాస్,భారత్, ఆర్ఎస్సై అఖిల్, ఇన్‌స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులకు సభ్యులు దోనూరు నర్సిరెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎన్నికలకు ముందు ప్రజలకించిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలమైందన్నారు.వృద్ధాప్యం, వితంతువు,వికలాంగుల పెన్షన్‌లు రాక అనేకమంది అర్హులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పక్కా ఇళ్లు లేక పూరి గుడిసెలో కాపురం ఉంటున్నారన్నారు.డిగ్రీలు చేసిన యువతకు నిరుద్యోగభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం ప్రారంభమై 40 రోజులు గడుస్తున్నా రైతులు ఆశించిన మేర వర్షాలు కురవడం లేదన్నారు.ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా నేటికి అందకపోవడం వల్ల రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారన్నారు.వెంటనే రైతు భరోసా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లందేవి చెరువు గ్రామ కార్యదర్శులు గంగాదేవి భిక్షపతి,గుండు లింగస్వామి,బద్దం జగాల్ రెడ్డి,జెనిగల యాదయ్య,ఉప్పలపల్లి బాలకృష్ణ,గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

చేనేత కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న 'వివిధ రకాల సమస్యల పరిష్కారం,చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం, కర్తవ్యాలు' అనే అంశంపై ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 12వ తేదీ శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పద్మసుదర్శన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మగ్గం,మరమగ్గాల(పవర్ లూమ్)చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగంగా జిల్లాలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను వెలుగులోకి తేవడం పరిష్కారం దిశగా కార్యక్రమాన్ని రూపొందిస్తుందని తెలిపారు.

న్యాయవాదులకు రక్షణగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపొందించాలి

- చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



న్యాయవాదులకు రక్షణగా కేంద్రప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపొందించాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. న్యాయవాదులపై జరిగిన దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గురువారం న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి, విధులను బహిష్కరించి చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు నిరసన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా సిద్దిపేటకు చెందిన న్యాయవాది రవికుమార్‌ను సిద్దిపేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ఈ సంఘటనను న్యాయవాదులందరం తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. న్యాయవాదులపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల రక్షణచట్టాన్ని తేవాలని కోరారు. న్యాయవాదులకు రక్షణగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీ ఎం.నర్సింహ, మహిళా రిప్రజెంటేటీవ్ అల్లి స్వాతి, సభ్యులు జక్కర్తి శేఖర్, శ్రీశైలం, న్యాయవాదులు బాల్యం వెంకటాచలపతి, తడకమోహన్, ఎలమోని శ్రీనివాస్, రాధాకృష్ణారావు, భిక్షమయ్య, బడుగు శ్రీకాంత్, ఎమ్‌డి.ఖయ్యుమ్‌పాషా, ఎం.సత్యనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టెస్కాబ్ చైర్మెన్‌ను కలిసిన ఉపేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌను

టెస్కాబ్ నూతన చైర్మెన్‌గా ఇటీవల నియమితులైన, రవీందర్‌రావును, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి హైదరాబాద్ టెస్కాబ్ కార్యాలయం వద్ద గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పూలబోకే అందజేసి, హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.టెస్కాబ్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు

డీజీపీ జితేందర్‌ను కలిసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర నూతన డీజీపీగా నియామకమైన జితేందర్‌ను గురువారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహాస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.శాలువా కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీస్‌శాఖ కీలకపాత్ర పోషించాలన్నారు.

'ఇండియన్ ఫైల్' సినిమా ఆడియో లాంచ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బొమ్మకు క్రియేషన్ పతాకంపై ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అద్దంకిదయాకర్ హీరోగా నటిస్తున్న ఇండియన్స్ ఫైల్ సినిమా ఆడియో లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ లాబ్స్‌లో బుధవారం రాత్రి ఘనంగా విడుదల చేశారు.ఆడియో లాంచ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంగీత దర్శకుడు ఎంఎం. కీరవాణి, నటుడు సుమన్, వెన్నెల గద్దర్, తెలంగాణ రాష్ట్ర ట్రైకర్స్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, కొరియోగ్రాఫర్ సుచిత్ర చంద్రబోస్, దర్శక నిర్మాత మురళి, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ తదితరులు పెద్ద ఎత్తున అభిమానుల మధ్య ఆడియో లాంచ్ నిర్వహించారు. సినిమా హీరో అద్దంకి దయాకర్, బొమ్మకు మురళి, వెన్నెల గద్దర్‌లను కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ నాయకులు తుంగకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



14న ప్రియాంక ఆస్పత్రిలో ఉచిత సంతాన సాఫల్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 14న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శాంతినగర్‌లోని ప్రియాంక ఆస్పత్రిలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రసూతి వైద్యురాలు, గైనకాలజిస్టు డాక్టర్ శ్వేత ప్రియాంక గురువారం తెలిపారు. వందలాది మంది దంపతులకు విజయవంతమైన చికిత్స అంది ంచిన హైదరాబాద్ బెస్ట్ ఫెర్టిలిటీ హాస్పిటల్ పెలిసిటి ఐవీఎఫ్, ప్రియాంక హాస్పిటల్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత సంతానసాఫల్య వైద్య శిబిరమని తెలిపారు.ఈ నెల 14న ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రియాంక హాస్పిటల్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 8953535376, 9948881189 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కలుషితనీరు తాగి మూగజీవాలు మృత్యువాత

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం రామలింగపల్లి పరిధిలో విషపూరితమైన కెమికల్‌ను గ్రామాల్లోకి చెరువుల్లోకి వదులుతున్నారు.పలు కంపెనీల యజమాన్యం నిర్లక్ష్యం తో వ్యర్థ రసాయనాలను కుంటలు చెరువులలోకి వదులుతున్న పరిశ్రమలు వ్యర్థ రసాయన కలుషిత నీరు తాగి మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. అదే గ్రామానికి చెందిన మచ్చుని తిరుపతి పాడి గేదే కెమికల్ నీరు తాగి మృతి చెందింది.దీని విలువ సుమారు రూ.1.10లక్షలు ఉంటుందని బాధితుడు వాపోయాడు. వ్యర్థ రసాయన నీరు తాగడం వలన పాడే గేదె మృతి చెందిందని గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మృతి చెందిన పాడే గేదెతో నిరసన వ్యక్తం చేశారు.మొన్నటికి మొన్న స్థానిక రామయ్య చెరువులోకి కంపెనీ నుంచి రసాయన వ్యర్థాలు తాగి బర్రెలు,గొర్రెలు మృతి చెందాయని గ్రామస్తులు ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు నల్లగొండ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు జిల్లా అధికారులు ఫిర్యాదు చేయడంతో వారం రోజుల కింద విచారణ చేశారు.కంపెనీ లోపల ఇతర పరిసరాలతో పాటు చెరువులోని నీటిశాంపిల్స్ సేకరించి పంపించినట్టు తెలిపారు.విచారణ జరిగిన రెండు రోజులకే గేదె మృతి చెందడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే కంపెనీపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. గ్రామపంచాయతీ పాలకవర్గం కానీ, అధికారులుగానీ పట్టించుకోకపోవడం కారణంగా రైతులు ఆ గేదెను గ్రామపంచాయతీ ముందు ఉంచి నిరసన తెలిపారు.సదురు కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఈర్లపెల్లి భిక్షపతి ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందారు. వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన పైళ్ల వెంకట్ రెడ్డి శాలిని వారి అత్తమామ సత్యనారాయణరెడ్డి రాణమ్మ జ్ఞాపకార్థం రూ.10 వేల రూపాయలు, మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్య ఉపేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చెరకు శివయ్య, మొగిలిపాక నర్సింహా, ఈతాప రాములు, కొండే కిష్టయ్య, మంగబాలయ్య, గూడూరు వెంకట్ రెడ్డి, వేముల భిక్షపతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఆరేండ్ల నుండి రావాల్సిన ఏరియర్స్ ఇవ్వాలని కోరారు. గ్రామ పంచాయతీ మున్సిపల్‌లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాస్కర్, ముత్తమ్మ, చంద్రకళ, శారద,గిరి, శంకర్, హరికృష్ణ, నరేష్, కవిత,బాలస్వామి, రవి, సత్తయ్య, నర్సింహ పాల్గొన్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం జులై 12, 2024 www.navatelangana.com

దేవాలయ కమిటీ చైర్మెన్‌గా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని వరవర రంగనాయక స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమం దేవాలయ డివిజన్ ఇన్స్పెక్టర్ ఈ రమేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మెన్ ఈర్ల లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు కంపసాటి నాగేశ్వరరావు, లింగంపల్లి బిక్షం, బల్గూరి సైదులు, సాయిని సీతయ్య, కుక్కడపు గురవయ్య, ఉల్లి నాగలక్ష్మి లను నాయకులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, సీనియర్ నాయకులు ఈర్ల సీతారామరెడ్డి, ఈర్ల నారపరెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వరరావు, జాబిశెట్టి నాగప్రసాద్, బండి చిన్న కటయ్య, షేక్ జానీ, కార్యదర్శి వెంకట చలపతి, శంభిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

మీ సేవ ఆపరేటర్ల సమావేశం

నవతెలంగాణ-మునగాల

తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో మీసేవ ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ మీసేవ ఆ పరేటర్లు వివిధ ధ్రువీకరణ పత్రముల ఆన్లైన్ కొరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే వసూలు చేయాలని సూచించారు. అంతకంటే ఎక్కువ వసూళ్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకు న్న వికలాంగుల నుంచి అధికంగా డబ్బులు వసూళ్లు చేయవద్దని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహ శీల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐలు రామారావు, గవ్వా రాధారెడ్డి పాల్గొన్నారు.

గంజాయి మత్తులో... నియోజకవర్గం !



- రోజురోజుకు పెరిగిపోతున్న గంజాయి రవాణా, వాడకం
- గంజాయి అమ్ముతూ, సేవిస్తూ పోలీసులకు పట్టుబడుతున్న యువత
- మండల, గ్రామ స్థాయిలో గంజాయి కట్టడిలో విఫలమౌతున్న అధికారులు
- మత్తుకు బానిసలుగా మారుతున్న యువత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గంజాయి వాడకం, రవాణా రోజురోజుకి పెరిగిపోతూ ఉంది. ఇందుకు తాజాగా యువత గంజాయి అమ్ముతూ, సేవిస్తూ పోలీసులకు పట్టుబడుతున్న కేసులే సాక్ష్యంగా చెప్పవచ్చు. గత నాలుగు సంవత్సరాల క్రితం పట్టణంలోనూ నియోజకవర్గం పరిధిలోను మొదలైన గంజాయి వాడకం, అమ్మకాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. కొందరు యువకులు గంజాయి వాడకానికి బానిసై ఏ పని చేయకుండా కుటుంబాలకు భారంగా మారుతూ.. వాళ్ళ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. హుజూర్నగర్ పట్నంతోపాటు మఠంపల్లి, నేరేడుచర్ల, గరిడేపల్లి మేళ్లచెరువు మండలాల పరిధిలో కూడా గంజాయి వాడకం ఇటీవల అధికమైనట్లు తెలుస్తోంది. పోలీసుల దాడుల్లో దొరుకుతున్న గంజాయి ఇందుకుబలమైన సాక్షాలుగా నిలుస్తున్నాయి. తాజాగ గత మంగళవారం రాత్రి హుజూర్నగర్ పట్టణంలో 8 మంది యువకులు ఒక 1 ముఠాగా ఏర్పడి అరకు నుండి గంజాయి తీసుకుని వచ్చి వారు గంజాయి సేవించడంతోపాటు ఇతరులు కూడా విక్రయిస్తున్నారని సమాచారంతో పట్టణంలోని లింగగిరి రోడ్డులో పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. 235 గ్రాములు కొద్ది మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ముఖ్యంగా మఠంపల్లి మేళ్లచెరువు హుజూర్నగర్ ఆంధ్ర బార్డర్‌కు సరిహద్దులు ఉండటం మరోవైపు కోదాడ కూడా ఆంధ్ర సరిహద్దుల్లో ఉండటం ఈ ప్రాంతాల నుండి వివిధ రకాల వాహనాలలో వివిధ రూపాలలో గంజాయిని పోలీసుల కళ్ళు కప్పి తరలిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో గంజాయి విచ్చలవిడిగా తరలి వస్తుందని ఆరోపణలు ఉన్నాయి. గంజాయి, మత్తు పదార్థాలు రవాణా వాడకం మీద ఉక్కు పాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేయడమే కాకుండా ఆ శాఖను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం ఉన్నటువంటి ఫోర్ వీలర్ వాహనాలను సరఫరా చేయటంతో పాటు ద్విచక్ర వాహనాలను కూడా ఇచ్చారు. రాష్ట్రస్థాయిలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నప్పటికీ మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఉన్న పోలీసు అధికారులు గంజాయి వాడకం చేస్తున్న వారి పట్ల కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే రోజురోజుకు అది పెరిగిపోతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాలలో గంజాయి వాడకం దారులు విక్రయదారులు పోలీసులకు దొరికినప్పటికీ స్థానిక రాజకీయ నాయకుల జోక్యంతో వారిని వదిలి పెడుతుట్టుగా తెలుస్తోంది. పెద్ద మొత్తంలో గంజాయి దొరికినప్పటికీ కొద్ది మొత్తంలోనే దొరికినట్లు ఆధారంగా చూపెడుతున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. దీనివల్ల విక్రయదారులకు కఠిన శిక్షలు పడటం లేదు. గంజాయి రవాణా విక్రయం వాడకం చేస్తున్న వారిపై అన్ని రకాల సాక్షాలను సేకరించి పటిష్టంగా కేసు నమోదు చేసినట్లయితే వారికి కఠినమైనటువంటి శిక్షలు పడే అవకాశం ఉంది. ఆ విధంగా శిక్షలు పడినట్లయతే గంజాయి వాడకం రవాణా అమ్మకాలు కూడా తగ్గిపోతాయి వారిలో భయం పెరిగి ఆ వృత్తిని మానుకుంటారు. ముఖ్యంగా కొన్ని పోలీస్ స్టేషన్లో గంజాయి వాడకం దారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ.. అవగాహన కల్పించినప్పటికీ వారిలో పూర్తిస్థాయిలో మార్పు రావడం లేదు కొంతమంది మాత్రం మారుతున్నారు. ముఖ్యంగా జూనియర్ డిగ్రీ కళాశాల లోను ఇంజనీరింగ్ కళాశాలలోనూ పీజీ కళాశాలలోనూ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి గంజాయి వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేసుకుంటూ డాక్యుమెంటరీ ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థుల లో అవగాహన పెంపొందించినట్లయితే వాడకం తగ్గే అవకాశాలు ఉన్నాయి. పోలీసులు స్వచ్ఛంద సేవా కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినప్పుడే గంజాయి వాడకం విక్రయానికి తెరపడతుంది ముఖ్యంగా గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసినప్పుడే వాడకం పూర్తి స్థాయిలో తగ్గుతుంది ఆ దిశగా పోలీస్ శాఖ మరింత పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వెల్ఫేర్ బోర్డు అడ్వయిజరీ కమిటీని కార్మిక సంఘాలతో పునరుద్ధరించాలి

- భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాలి
- యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల పెండింగ్ క్లయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డు నుండి దారి మళ్లించిన నిధులను వెంటనే బోర్డులో జమ చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం దొడ్డి కొమురయ్య భవన్‌లో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోటం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ వెల్ఫేర్ బోర్డు నిధులను ఇప్పుడున్న చట్టం ప్రకారం కార్మికులకు అమలు చేస్తున్న క్లయిమ్స్ రాష్ట్రవ్యాప్తంగా 33,683 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏఎల్ఓ, ఏసీఎల్, డీసీఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమబోర్డులో ఉన్న 5500 కోట్ల రూపాయల నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా వైద్య పరీక్షలు, ట్రైనింగ్‌లు, ఆఫీసు సుందరీకరణ పేరుతో దుబార చేస్తున్నారన్నారు. ఇది ఆపకపోతే కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.జిల్లా కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంక్షేమబోర్డులో వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నా కార్మికులకు ఇస్తున్న నష్టపరిహారాలను పెంచడంలో అధికారులు సవిత తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. వెల్ఫేర్‌బోర్డు అడ్వయిజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు బోర్డులో రిజిస్టర్ అయ్యేటప్పుడు జరిగే చిన్న చిన్న పొరపాట్లను కూడా బోర్డు కొచ్చి సరి చేసుకోవాలని చెప్పడం కార్మికుల సమయాన్ని వృథా చేయడమేనని, ఆ అధికారాన్ని ఏఎల్ఓలకు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ, ఎస్.సైదాచారి, పోలేసత్యనారాయణ, వరికుప్పలముత్యాలు, కట్టబక్కయ్య, బి.వెంకటయ్య, గుండ్ల వెంకన్న, రాములు, వెంకట్‌రాములు, సిహెచ్ స్వామి, శ్రీను, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలి



- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

కౌలురైతులకు రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూర్ మండల పరిధిలోని కొండాపురం, నేర్మట గ్రామాలలో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వే ప్రతినిధి బృందానికి కౌలు రైతుల సమస్యలు వివరించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రైతుబంధు, రుణమాఫీ, ప్రభుత్వమే అందజేయాలని సర్వే బృందానికి వివరించారు. కౌలుకు సంబంధించినది ప్రతి ఎకరానికి రూ.5000 నుండిరూ.10,000 వరకు కౌలురైతులు చెల్లిస్తున్నారని తెలిపారు.ప్రతి గ్రామంలో45నుండి 60 మంది కౌలురైతులు వ్యవసాయం మీదనే ఆధారపడిజీవిస్తున్నారని తెలిపారు.వీరికి ప్రభుత్వ నుండి పంట రుణాలు అందడం లేదని, ప్రైవేటు అప్పుల మీదనేఆధారపడివ్యవసాయని సాగు చేస్తున్నారని అన్నారు. భూ ధరణి సమస్యలు ప్రతి గ్రామంలో భూ సమస్యల పైన భూమి ఎక్కువ తక్కువ సమస్యలతో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రతి మండలంలో 3000 నుండి 4000 వరకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, చివరికి హత్యలు దాకా దారితీస్తుందని, ఈ సమస్యలనుపాలక ప్రభుత్వాలే పెంచి పోషిస్తున్నాయని విమర్శించారు.భూ సమస్యలను పరిష్కారం చేయకపోవడం వలన రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగు చేసే రైతులందరికీ వయస్సుతో నిమిత్తం లేకుండా రైతు బీమా ఇన్సూరెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వర్తింపచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జె.ధనుంజయగౌడ్,ఉప్పునూతల చంద్రయ్య,వెంకన్న,మల్లయ్య, యాదయ్య,వీరమల్లఅంజయ్య,అయితగోని యాదయ్య,సత్తయ్య,లింగయ్య,లవకుశ,ఏ సత్తయ్య,గాలెంక కృష్ణయ్య, కొంపల్లి శంకర్, బి.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులపాటు కోర్టు విధుల బహిష్కరణ

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిగిరి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సిద్దిపేట బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాది రవికుమార్ పై సిద్దిపేట పోలీసులు దాడి చేయడానికి నిరసనగా రెండు రోజులపాటు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకటరెడ్డి తెలిపారు. న్యాయవాదిపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు. సిద్దిపేట బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది రవికుమార్ పై సిద్దిపేట పోలీసుల దాడిని నిరసిస్తూ నల్గొండ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించి కోర్టు ప్రాంగణం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కార్యదర్శి గిరి లింగయ్య, న్యాయవాదులు జి. వెంకటేశ్వర్లు, శ్రీనివాస చక్రవర్తి, మామిడి ప్రమీల, వంశీ కృష్ణ, ఎం ఆదిరెడ్డి, ఆవుల ప్రేమ్ సుందర్, ఏ. శంకరయ్య ఎల్. గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బిల్డర్ల సమస్యల పరిష్కారానికి కృషి



- భానుపురి బిల్డర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో బిల్డర్లు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం పేర్కొంది. గురువారం స్థానిక ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు మాట్లాడారు. బిల్డర్‌లకు అండగా ఉంటామని తెలిపారు. అసోసియేషన్ అనేది చాలా ముఖ్యమని ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను వెంటనే పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. అందరూ కలిసికట్టుగా ఉంటే ఎలాంటి సమస్యనైనా అవలీలగా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా పంతంగి దశరథ, అధ్యక్షులుగా కాతోజు శంకర్, ఉపాధ్యక్షులుగా ముశం హరి ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె అబ్దుల్ రహమాన్, సహాయ కార్యదర్శిగా నల్లగుంట్ల సాయి మేఘన మోహన్ ,కోశాధికారిగా ఓరుగంటి సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిల్డర్లు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలన



తిరుమలగిరి :తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి మాలిపురం గ్రామంలో పత్తి పంటలను గురువారం కెవికె గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ పరిశీలించి ప్రస్తుతం పత్తి పంట శాకియ దశలో ఉందని, ఈ దశలో పత్తి చేను అక్కడక్కడ అకస్మాత్తుగా చనిపోవడం, ఆకులు అన్నీ వాడిపోయి చివరకు మొక్క చనిపోవడాన్ని గమనించి వేరు వ్యవస్థకి తెగులు సోకినప్పుడు ఇలా అవుతుంది అని తెలియజేసారు. దీని నివారణకు తెగులు సోకిన మొక్కల అడుగు భాగాన వేరు వ్యవస్థ బాగా తడిచేటట్లు క్లోర్ పైరిఫాస్ 50 శాతం ఇ. 2.5 మిల్లి లీటర్లు లీటరు నీటికి మరియు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు కలిపి పోసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి డి.వెంకటేశ్వర్లు, రైతులు సొనబోయిన నాగయ్య, కొండయ్య, కొరివి రాములు పాల్గొన్నారు.


కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి



- జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-సూర్యాపేట

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి జిల్లాలో జనాభా పెరుగుదలను అరికట్టు టకు కృషి చేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జనాభా పెరుగుదలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన దంపతులు అందుబాటులో ఉన్న కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని కోరారు. మగవాళ్ళు నిరోధ్, వేసక్టమీ కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని తెలిపారు. ఆడవాళ్లకు అతి సులువుగా ఉన్న గర్భ నిరోధక నోటి మాత్రలు, అంతర ఇంజక్షన్లు, కాపర్టీ పద్ధతులు వాడాలన్నారు. జనాభా పెరుగుదల దాని ప్రభావం వల్ల సమాజంలో అన్ని రంగాలలో ప్రభావం చూపుతుందని అభివృద్ధికి నిరోధకంగా మారుతుందని హెచ్చరించారు. స్త్రీల వైద్య చికిత్స నిపుణులు డాక్టర్ బి వనజ మాట్లాడుతూ స్త్రీలకు అంతర ఇంజక్షన్ ద్వారా కుటుంబ నియంత్రణ పాటించే విధానము గురించి వివరించారు. కుటుంబ సంక్షేమ అధికారిని డాక్టర్ జయ శ్యాముందర్ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న కుటుంబ సంక్షేమ పద్ధతులపై వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ పి వెంకటరమణ, డాక్టర్ బి చంద్రశేఖర్, డాక్టర్ కోటి రత్నం, డాక్టర్ నాజియ తబస్సుమ్‌లు ప్రసంగించారు. అనంతరం కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన అర్హులైన దంపతులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కుటుంబ నియంత్రణ పద్ధతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డాక్టర్లకు సూపర్వైజర్లకు ఆరోగ్య సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమమును జిల్లా విస్తరణ ,మీడియా అధికారి ఏ అంజయ్య గౌడ్ సమన్వయం చేశారు.



హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

నల్గొండ కలెక్టరేట్: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ బేవరేజెస్ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జనరల్‌బాడీ సమావేశం ఇందిరానగర్ గోదాంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తూ ప్రమాదాల గురై మరణించినా నష్టపరిహారం పొందలేక అనాధలుగా మారిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా 50 ఏండ్లు నిండిన హమాలీలకు నెలకు రూ.6వేల పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలు బేవరేజెస్, ఎఫ్‌సీఐ, సివిల్ సప్లై, మార్కెట్, ఎలక్ట్రిసిటీ స్టోర్,సీడబ్ల్యూసీ,ఎస్‌డబ్ల్యూసీ తదితర సంస్థలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ నల్లగొండ గోదాం అధ్యక్షులు జెర్రిపోతుల సైదులు, కార్యదర్శి తొట్ల లింగయ్య ఉపాధ్యక్షులు క్యాస రమేష్, కోశాధికారి తూర్పునూరి ప్రసన్నకుమార్, మాజీ అధ్యక్షులు సల్ల యాదయ్య, మాజీ కార్యదర్శి లోడంగి ఉపేందర్, మాజీ ఉపాధ్యక్షులు అశోక్, కమిటీ సభ్యులు పాయిలి అరుణ్, వనపర్తిసైదులు, సోము లింగస్వామి, మేస్త్రీలు దొండ మధు, తొట్లసోములు మట్టిపల్లి పాండు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



కదం తొక్కిన విద్యార్థి లోకం

- స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- ఫీజులు విడుదల చేయకపోతే చదివేది ఎట్లా ?
- విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు
- హాస్టలు, కేజీబీవీలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి లోకం కదం తొక్కింది. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు భారీగా తరలివచ్చి ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.ధర్నాను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సుమారు రూ.8000 కోట్లు బకాయిలు ఉండడం వల్ల ప్రయివేట్ కళాశాలలో చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదన్నారు.విద్యార్థులకు ఇవ్వాల్సిన స్టడీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రయివేట్ కళాశాల యాజమాన్యం ఇబ్బందులకుగురి చేస్తుందని చేస్తుందన్నారు. నల్గొండ జిల్లాలో పాఠశాలు ప్రారంభమై నెల రోజులు కావొస్తున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ హాస్టల్లో ఉండే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందించే పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు, సంక్షేమ హాస్టళ్లకు రాలేదని విమర్శించారు.దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురై చదివిన మధ్యలోనే ఆపివేస్తున్నారని ఆవేదన చెందారు. జిల్లావ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లు, గురుకులాలు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలు, విద్యార్థులకు పెట్టే భోజనానికి సంబంధించిన బియ్యం నాణ్యత లోపించి వస్తున్నాయన్నారు.వెంటనే కలెక్టర్ సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి నాణ్యమైన బియ్యం అదే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అన్ని వసతిగృహాలు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించే విధంగా జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ కుంచం కావ్య, జిల్లా ఆఫీస్‌బేరర్స్ రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వేంకటేష్, కోరే రమేశ్, సంపత్, యువరాజ్, రావణ్, జగదీష్, వీరన్న, ప్రసన్న, అజయ్, నరేష్, యశ్వంత్,నిశ్వంత్, సన్ని, కార్తీక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జులై 12, 2024 | www.navatelangana.com

నోముల పాఠశాల ఉపాధ్యాయులకు ఘనసన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామ ప్రాథమిక పాఠశాల నుండి బదిలీ, ప్రమోషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులు కనుకుంట్ల నవీన్‌రెడ్డి, వీర్లపాటి గోపయ్య, చెరుకు శ్రీనివాసులు, ఓ.వీరయ్యలను గురువారం సాయంత్రం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృతారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల చల్మరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు 12 ఏండ్లుగా పాఠశాల అభివృద్ధి కోసం వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాణాల రాంరెడ్డి, సీహెచ్.ఉదయశ్రీ, సునీత, సృజన, కే.రవి, నాయకులు యాస కర్ణాకర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ కోడింగ్ రంగంలో అవకాశాలపై అవగాహన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల, టాస్క్ ఆధ్వర్యంలో మెడికల్ కోడింగ్‌లో ఎంజీయూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి త్రీ ఎక్స్ సంస్థ హైదరాబాద్ ప్రతినిధులు విద్యార్థులతో ముచ్చటించారు. మెడికల్ కోడింగ్ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నట్లు సంస్థ చీఫ్ మహమ్మద్ సమీహుల. రెండు విడతలుగా జరిగిన కార్యక్రమంలో మొదటగా జీవశాస్త్రాల విద్యార్థులకు అనంతరం రసాయన, ఫార్మా విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా కె.ప్రేమ్‌సాగర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రామచందర్ గౌడ్ , డా శ్రావ్య డా.స్వామి, డా. శ్రీను, సమరీన్ కాజ్మీ, వాగ్దేవి, డా.ఇందిరా పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



గ్రామ పంచాయతీలలో నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.మండలంలోని జేకేసారం గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) పల్లెపోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ,మురుగునీరు నిలువలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఈనెల 22,23వ తేదీల్లో గ్రామపంచాయతీల ఎదుట, 25న ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహిస్తామన్నారు. గ్రామాలు అంటే దేశానికి పట్టుగొమ్మలన్నారు.కానీ నేడు ఆ గ్రామాలు సమస్యలకు నిలయంగా మారాయని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడంలో విఫలం అయిందని అన్నారు.గ్రామాలలో సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగ్యూ జ్వరాలతో లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని తెలిపారు.అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బురుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు రాగిరి కిష్టయ్య, తడక మోహన్, చిరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు పల్లె మధు, కృష్ణ, పొట్ట శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి బోదాసు వెంకటేశం,నాయకులు చిరిక అలివేలు, మడగొని మారయ్య,ఎడ్ల నరసింహ, దొడ్డి లింగస్వామి,నక్క లక్ష్మయ్య, వనం విజయ్, బోదాసు నరేష్,రుద్రగోని మధు తదితరులు పాల్గొన్నారు.

'వైకుంఠదామంలో కనీస వసతులు కల్పించాలి'



మోత్కూర్: మండలంలోని పాటిమట్ల గ్రామంలోని వైకుంఠదామంలో కరెంట్, స్నానాలు చేయడానికి నీరు వసతి కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పోరుబాటలో భాగంగా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వైకుంఠదామంలో, స్నానాలు చేయడానికి నీటి వసతి, కరెంట్ సౌకర్యాలు కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి, గ్రామాలలో వైకుంఠ దామాలు నిర్మించినప్పటికీ, వాటిలో వసతులు కల్పించలేక పోయిందని విమర్శించ్చారు. కనీస వసతులైన, నీరు, కరెంట్ సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, కురిమిటి యాదయ్య, మెతుకు సాయిలు, మెతుకు శేఖర్, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులు రాకుండా క్షేత్రస్థాయిలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

భువనగిరి కలెక్టరేట్ :అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో ముందస్తు జాగ్రత్తలు. తీసుకోవాలని, చిన్న చిన్న విషయాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర హనుమంత్ కే.జెండగే ఆదేశించారు.గురువారంకలెక్టరేటు సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లతో ఆయన సీజనల్ వ్యాధుల ముందస్తు జాగ్రత్తలపై సమీక్షించారు. మున్సిపాలిటీలు, గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గుంతలను పూడ్చాలని, బ్లీచింగ్, ఆయిల్‌బాల్స్, ఫాగింగ్ ఏర్పాట్లతో దోమల నివారణకు కృషి చేయాలని, గ్రామాలలోని మంచినీటి ట్యాంకులను ప్రతి నెలా 1, 11, 21 తేదీలలో తప్పనిసరిగా క్లీనింగ్ చేసి క్లోరినేషన్ చేపట్టాలని, 7 రిజిష్టర్లను సక్రమంగా అమలుచేయాలని ఆదేశించారు. నిర్ణీత షెడ్యూలు ప్రకారం ఫాగింగ్ పనులు పకడ్బందీగా చేపట్టి దోమల నివారణకు కృషి చేయాలని తెలిపారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు.ముఖ్యంగా పంచాయతీరాజ్, రూరల్ వాటర్ సప్లై, మహిళా శిశు సంక్షేమ శాఖ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, విద్యాశాఖ, మున్సిపల్ శాఖలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, దోమలు నిలువ ఉండడానికి వీల్లేకుండా ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చూసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.జూలై 11వ న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. అధిక జనాభా వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగా హన కల్పించి చిన్న కుటుంబాల ప్రాము ఖ్యతను తెలియజేయడానికి గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు, వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ మేమం టోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, జిల్లా పంచాయతీ అధికారి సునంధ, అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయన్నారు.అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 66 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్క సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో అలాగే రహదారులకు ఇరువైపులా అన్నిచోట్ల మొక్కలు నాటాలని కోరారు. అంతకుముందు మంత్రి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. పదవ తరగతిలో గత సంవత్సరం ఎంతమంది పాస్ అయ్యారని? అడిగి తెలుసుకున్నారు. 16 మందికి 14 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలపగా పదవ తరగతిలో ఏ ఒక్కరు ఫెయిల్ కాకూడదని, తప్పనిసరిగా 9.5 పైనే గ్రేడ్ రావాలని, ఇందుకు గాను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదనంగా క్లాసులు తీసుకోవాలని చెప్పారు.

మీరేం కావాలనుకుంటున్నారు..?

పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఏం కావాలనుకుంటున్నారని అడిగారు. తనతో పాటు,_ కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి జిల్లా కలెక్టర్‌గా, మంత్రిగా అయ్యామని విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, ఇప్పటినుండే జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలకు అవసరమైన డ్యూయల్ డెస్కను మూడు నాలుగు రోజుల్లో పంపించడం జరుగుతుందని, అదేవిధంగా పాఠశాలకు తాగునీటి కోసం వాటర్ ట్యాంకు కోరగా తక్షణమే మంజూరు చేశారు.నాలుగు టాయిలెట్లను, ముగ్గురు స్కావెంజర్లను తక్షణమే ఏర్పాటు చేస్తానని, మంత్రిహామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డిజిటల్ బోర్డుపై తరగతులను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర వివరాలను తక్షణమే సమర్పించాలని డీఈఓ ను ఆదేశించారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి వనమహోత్సవం జిల్లా లక్ష్యాలను మీడియాకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, డీఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ భూమయ్య, ఆర్డీవో రవి, డీఎస్పీ శివరామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి,మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ పల్లి ఎల్లయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యాన్ని లోపాలు లేకుండా అందించాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- తిప్పర్తి పీహెచ్‌సీ ఆకస్మికతనిఖీ
- విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్ పై చర్య తీసుకోవాలని డీఎంహెచ్‌ఓకు ఆదేశం
- సకాలంలో రిపోర్ట్ ఇవ్వని ల్యాబ్ టెక్నిషీయన్‌పై ఆగ్రహం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పేద ప్రజలకు అందించే విద్య, వైద్య సౌకర్యాలను ఎలాంటి లోపం లేకుండా అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా తిప్పర్తి మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రాన్ని, కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్యకేంద్రంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్‌ను, ల్యాబ్ టెస్టుల రిజిస్టర్ తదితర రిజిస్టర్లన్నింటిని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రసవం కోసం నల్గొండ ఆసుపత్రికి పంపించిన పేషంట్ల పేర్లను తీసుకొని నేరుగా వారికి ఫోన్ ద్వారా మాట్లాడారు. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లతో సైతం ఆయన ముఖాముఖి మాట్లాడి ఎక్కడినుండి వచ్చారని? ఇప్పుడు ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను చిరునామా,ఫోన్ నెంబర్‌తో సహా రిజిస్టర్ లో నమోదు చేయాలని, ల్యాబ్ రిపోర్టులను ఎప్పటికప్పుడే పేషెంట్ కు పంపించాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో రోగుల పూర్తి వివరాలు, ఫోన్ నెంబర్‌తో సహా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫోన్‌లో ఆదేశించారు. అనధికారికంగా విధులకు గైర్హాజరైన ఫార్మాసిస్టుపై చర్య తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. సకాలంలో ల్యాబ్ రిపోర్ట్‌ను పంపించకపోవడంపై ల్యాబ్ టెక్నీషియన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.సమయానికి ఆస్పత్రికి రావాలని వైద్య సేవలనుందించాలని వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

కస్తూర్బాగాంధీ పాఠశాల సందర్శన...

అనంతరం కలెక్టర్ కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి అక్కడ విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న భోజనం, తాగునీరు,ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి స్థానాలను పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మాడుగులపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను తిప్పర్తి కేజీబీవీలో నిర్వహిస్తున్నందున వసతి ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వసతి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని వేములపల్లి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌కు మార్చాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఎంపీడీఓ, తహసీల్దార్ ఉన్నారు.



న్యాయవాదులపై వరుస దాడులు ఆందోళనకరం

కోదాడరూరల్:న్యాయవాదులపై వరుస దాడులు ఆందోళనను కలిగిస్తున్నాయని బార్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. గురువారం కోర్టు ఆవరణలో సిద్దిపేటలో న్యాయవాదిపై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర బర్‌అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె. మూర్తి మాట్లాడారు. కొత్త చట్టాలు అమలు అయిన నాటి నుండి భద్రాచలం, వరంగల్, సిద్దిపేటలో న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, బార్ అసోసియేషన్ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు, హేమలత, దొడ్డ శ్రీధర్, నాగుల్ పాషా, సామా నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, తమ్మినేని హనుమంతరావు ,కాకర్ల వెంకటేశ్వర్లు, వి రంగారావు, చిలువేరు వెంకటేశ్వర్లు, రాజారాం, రంజాన్ భాష, సాధు శరత్ బాబు,ముల్క వెంకట్ రెడ్డి, బండి వీరభద్రం, రమేష్, అబ్దుల్ రహీం, యశ్వంత్ రామారావు, షేక్ నజీర్, ఉయ్యాల నరసయ్య, కోదండపాణి, జానీ పాషా, బెల్లంకొండ గోవర్ధన్, సీతారామరాజు, తాటి మురళి, షేక్ నాగుల్ మీరా, వెంకటాచలం, భీమయ్య పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు మేకల లక్ష్మమ్మ అకాల మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులకు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం రాఘవపురం గ్రామంలో లక్ష్మమ్మ మృతదేహానికి పార్టీ జిల్లా కమిటీ తరపున సంతాపం ప్రకటించారు. భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కమిటీ కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండలకార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు దేవేందర్‌రెడ్డి, చింతలసుబ్బారెడ్డి, ఉమర్, సత్యనారాయణ, మహేష్, ఐలయ్య, నగేశ్, రంజిత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాసంస్థలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గంగాధర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. మొదటగా ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలించి ఎంపీడీవో నాగవేణి, సూపరింటెండెంట్ హరితాదేవిల ద్వారా వివరాలు తెలుసుకున్నారు.ఆరు గ్యారంటీలలో దరఖాస్తులను నేరుగా ప్రజల నుంచి ఆయన స్వీకరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ దామోదర్ ఎంపీడీవో నాగవేణిలతో కలిసి గురుకుల కళాశాల పాఠశాలను తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ మధుసూదన్‌రావు ద్వారా విద్యార్థుల సంఖ్యను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.పరిసరాల ప్రాంతాన్ని, మొక్కలను పారిశుధ్యాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. భవనం వెనకాల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని సూచిస్తూ బ్లీచింగ్‌ఫౌడర్ చల్లాలని, పార్కింగ్ మిషన్ ఉపయోగించాలని రాజపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డికి సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.9వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు.ఆ సమయంలో విద్యాబోధన చేస్తున్న టీచర్‌తో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. డైనింగ్‌హాల్‌లోకి వెళ్లి ప్రతి వంటకాన్ని రుచి చూసి స్వయంగా భోజనం చేశారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు.

సీఐని విధుల నుండి తొలగించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన అగ్రకుల సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేయడంతో పాటు సర్వీస్ నుండి పూర్తిగా విధుల నుండి తొలగించాలని జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ఇంటిలో వారికి ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కోఆర్డినేటర్ కందుకూరు సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నూతనంగా బాధ్యతలు తీసుకుంటున్న నూతన తెలంగాణ డిజిపి జితేందర్ మొట్టమొదటగా అశ్వరావుపేటలో జరిగిన ఘటనపై జ్యూడీషియల్ ఎంక్వయిరీ కమిటీ వేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షుడు పడిశాల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి టౌన్ ఇన్చార్జి కందుకూరి మహేష్, నాగరాజు, వెంకన్న, వంగాల పరుశురాములు పాల్గొన్నారు.

వాహనాలు కండిషన్‌లో ఉండే విధంగా చూసుకోవాలి

- ఎస్పీ శరత్ చంద్రపవర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రతి వాహనాన్ని మంచి కండీషన్‌లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలని ఎస్పీ శరత్ చంద్రపవర్ అన్నారు.గురువారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలను సమకూర్చడంతో ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ, లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారిని ఆదేశించారు.వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,కండిషన్‌లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లను ఆదేశించారు. డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జనాభా నియంత్రణ అందరి బాధ్యత అని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందాలన్నా, కుటుంబం అభివృద్ధి చెందాలన్నా జనాభా నియంత్రణ ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్‌ఓ సునంద, పిహెచ్‌ఎన్ అనంతలక్ష్మి, హెచ్‌ఈఓ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఏఎన్‌ఎంలు వీరమ్మ, దుర్గాభవాని, సరిత, వివిధ గ్రామాల ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

'అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-గరిడేపల్లి

అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ కోరారు.మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లకి ఇంటికి పది నెలలు కిరాయి ఇవ్వకపోవడంతో నిర్వాహికులు ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఆరు నెలలుగా కూరగాయల బిల్లులు, సంవత్సరం నర నుంచి ఈవెంట్స్ బిల్లులు ఆగిపోయాయన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నాయీ బ్రాహ్మణుల నిరసన

నవతెలంగాణ కోదాదరూరల్

తమ కుల వృత్తిని కాపాడాలని కోదాడ నాయీ బ్రాహ్మణ సేవాసంఘం గురువారం కోదాడ పట్టణంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. తమ కులవృత్తి పై ఆధారపడి పట్టణ వ్యాప్తంగా 150 కుటుంబాలకు పైగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని, కానీ ఇతర కులాల వాళ్ల కూడా ఇప్పుడు మంగలి షాపులు పట్టణంలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారని, దీంతో మా మనుగడ ప్రశ్నార్థమయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇతర కులాల వారు మంగలి షాపులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని షాపుల నిర్వాహకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ విద్య ఎంతో అవసరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పూర్వ ప్రాథమిక విద్య బాల్యంలో ఉన్న విద్యార్థులకు విద్యార్థుల జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పస్య శ్రీనివాసరెడ్డి అన్నారు బుధవారం హుజూర్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై జరిగిన శిక్షణాకార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హెమాదేవి ప్రిన్సిపల్ రవీందర్ మాస్టర్ ట్రేట్కనర్స్ నాగరాణి వసంతలక్ష్మి సూపర్వైజర్లు నిర్మల రమాదేవి యశోద సునీత ఉపేంద్ర వైష్ణవి కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

జేఎల్ ఫలితాల్లో శ్రావణికి 13వ ర్యాంకు

నవతెలంగాణ-అర్వపల్లి

టీజీపిఎస్‌సీ విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో మండలంలోని రామన్నగూడానికి గ్రామానికి చెందిన పొట్టేపాక లింగయ్య ధనమ్మల చిన్న కూతురు పొట్టేపాక శ్రావణికి రాష్ట్ర స్థాయిలో(బోటని)13వ ర్యాంక్ సాధించింది. గతంలో ప్రకటించిన గ్రూపు 4 ఫలితాలలో జిల్లాలో 19 ర్యాంక్ సాధించింది. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయవిద్య 2వ సంవత్సరం చదువుతుంది. పేదకుటుంబానికి చెందిన శ్రావణి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్లకు అధికారుల మినహాయింపు !

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలంలోని రామన్నగూడెం ఏపూరు ముక్కుడుదేవులపల్లి మక్త కొత్తగూడెం గ్రామాల నుండి ప్రతిరోజు 30 ట్రాక్టర్ ల కు పైగా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రతినిత్యం పోలీస్ స్టేషన్ రెవిన్యూ కార్యాలయం ముందు నుండి ఇసుక తరలిస్తున్నప్పటికీ ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూర్ మండల ట్రాక్టర్ల కు పోలీసులు రెవిన్యూ అధికారులు ఇసుక తరలింపు కు అనుమతులు ఇచ్చారా అని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల స్థలం అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల స్థలం అక్రమంగా పట్టా పాస్ పుస్తకాలలో ఎక్కించుకొని రైతు బంధు, బ్యాంకుల్లో ఋణం పొందుతున్నా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మద్దిరాల మండలకేంద్రంలో 345 సర్వే నెంబర్ లో తూడి నర్సింగ రెడ్డి గత కొంత కాలం క్రితం సుమారు ఐదు ఎకరాల భూమి గ్రామ ప్రజల సౌకర్యార్థం బహులుకరించారని , పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం పాఠశాలలు స్థలం పట్టా చేసుకొని రైతు బంధు, రుణమాఫీ పొందడం దారుణం అని అన్నారు. అట్టి సొమ్మును రికవరీ చేయించి ప్రభుత్వానికి అప్ప జెప్పాలని కోరారు. తహసీల్దార్ సర్వే చేయించి వారి పాస్ బుక్ లు రద్దు చేయాలని, సంబంధిత అధికారి ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏ ఆర్ ఐ వహీద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి కేసులో నలుగురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి గ్రామంలో వ్యక్తి మృతి కేసులో నలుగురు నిందితులను గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. యాద్గార్పల్లి గ్రామానికి చెందిన ముల్కపల్లి సతీష్‌కి అదే గ్రామానికి చెందిన కుంచం విక్రమ్‌కి రెండు నెలల క్రితం గొడవ జరిగింది. ఈ విషయంలో రైస్ మిల్లు డ్రైవర్‌గా పనిచేస్తున్న వస్కుల జనార్థన్(34) అనే వ్యక్తి సంతోష్‌కి మద్దతుగా ఉన్నాడు. దీన్ని మనసులో ఉంచుకున్న విక్రమ్ ఈ నెల 7వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో గ్రామంలోని కిరాణషాప్ వద్దకి వచ్చిన జనార్థన్‌తో గొడవపడ్డాడు. గొడవ విషయం అతని తల్లిదండ్రులైన కుంచం శ్రీనివాస్, ఎల్లమ్మలతో పాటు సోదరుడు అజిత్‌కి ఫోను ద్వారా సమాచారమిచ్చాడు. దీంతో అక్కడకి చేరుకున్న విక్రమ్ కుటుంబ సభ్యులంతా కలిసి జనార్థన్‌ని తీవ్రంగా కొట్టి గాయపర్చారు. గాయలపాలైన జనార్దన్‌ని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 9న మృతి చెందాడు. మృతుని సోదరుడు కొండల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన రూరల్ పోలీసులు దాడి ఘటనలో పాల్గొన్న కుంచం విక్రమ్, కుంచం పెద్ద శ్రీను, కుంచం యల్లమ్మ, కుంచం అజయ్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కి తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ ఎస్ఐ నరేష్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

గాదరిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఉస్మానియా ఉద్యమ కెరటం, తుంగతుర్తి అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని బిఆర్ఎస్ అనుబంధ ఎస్సీ సెల్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరు బాబు హెచ్చరించారు. గురువారం ఆయన తిరుమలగిరిలో విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన ఉద్యమంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసి చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జరిగిన ఉద్యమంలో ఎన్నో కేసులు ఉన్నా జైలు పాలై ఉద్యమంలో చురుకుగా పాల్గొని తుంగతుర్తి నుండి రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా గెలిచిన గాదరి కిషోర్ కుమార్ ను విమర్శించే అర్హత వారికి లేదని ఆయన ఖండించారు గాదరి కిషోర్ కుమార్ ఒక ఉద్యమ నేత,అని అతన్ని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఆయన హెచ్చరించారు.మతి లేని మానవతారాయ్ గాదరి కిశోరన్న గురించి మాట్లాడితే చెప్పుతో కొడుతా...ఇంకోసారి మా నాయకుల గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే బట్టలు విప్పి ఆర్ట్స్ కళాశాల ముందు నిలబెడుతాం బిడ్డ ఖబడ్దార్. కాంగ్రెస్ పార్టీలో కార్పోరేషన్ పదవి కాదుగా ఓ యు లో నీకు అటెండర్ పోస్టు కూడా దొరకదు మానవతరాయ్.రేవంత్ రెడ్డి ఓ యు విద్యార్థులు బీరు, బిర్యానీలకు ఆశ పడుతారు అన్నప్పుడు మానవతరాయ్ ఎక్కడ పడుకున్నావ్ అంటూ ప్రశ్నించారు. ఎన్నికల ముందు మూట కోసం బి ఆర్ ఎస్ పార్టీలో చేరి రేవంత్ రెడ్డిని నోటికీవొచ్చినట్టు మాట్లాడిన నువ్వు నీతులు చెప్పితే ఎవ్వరూ నమ్మరన్నారు.మా నాయకులు కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు,గాదరి కుమార్ గురించి ఓ యు నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామన్నారు.

ఇండ్లపై వెళ్లిన11 కేవీ విద్యుత్ తీగలను తొలగించాలి

నవతెలంగాణ-చిట్యాల టౌన్

గుండ్రాంపల్లి గ్రామంలో 8,9,10 వార్డులల్లో ఇండ్ల మీద ఉన్న 11కె.వి విద్యుత్ తీగలను తొలగించాలని సీపీఐ(ఎం)ట చిట్యాల రూరల్ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా విచ్చేసిన అగ్రికల్చర్ అధికారి జేడీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేండ్లుగా 11 కెవి విద్యుత్ తీగలను ఇండ్ల మీద ఉండడం మూలంగా అర్ధరాత్రి కరెంటు వైర్లు తెగిపోవడం తోటి ఇండ్లలల్లో ఉన్న ప్రజలు చావు బతుకుల తోటి జీవనం కొనసాగించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని ఈ ప్రభుత్వ హయాంలోనైనా కరెంటు వైర్లను తొలగించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య నాయకులు జోగు లక్ష్మయ్య, రమేష్ ,సత్తయ్య ,ముత్తయ్య, లింగస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు తమ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోశాధికారి హమీద్ ఖాన్, జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు , మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మన అమ్మ మనసారే మనసారా

నవతెలంగాణ-నకిరేకల్

మన అమ్మ మనసారే మనసారా కార్యక్రమం లో భాగంగా గురువారం పట్టణంలోని డాక్టర్స్ కాలనీ సూదిని మాలతి శ్రీనివాస్‌రెడ్డి ఇంటి నుండి శివాలయం పార్వతి అమ్మవారికి ఆరవ గ్రూపు సభ్యులు ఒడిబియ్యం సమర్పించారు.అనంతరం అమ్మవారికి సారా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ గుడి చైర్మెన్ బ్రహ్మదేవర పద్మ, సలహాదారి గర్రె ఝాన్సీ, అధ్యక్షులు రావిరాలకవిత, కార్యదర్శి చల్లరామ కోశాధికారి మూడుదుడ్ల వెంకటలక్ష్మి, సూదిని మాలతి, కాసర్ల లక్ష్మి, రామ పాల్గొన్నారు.

భేషరతుగా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైతులకు భేషరత్‌గా రూ.2లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి అధ్యక్షతన గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతు సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు చేసే ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.15000 రైతు భరోసా ఇవ్వాలని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కౌలు రైతులకు సంవత్సరానికి 15 వేలిచ్చి ఆదకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అంజయ్య యాదవ్, జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, నాయకులు పాలకూరి ఎలేందర్ రెడ్డి, చలమల సీతారాం రెడ్డి, గుండా నవీన్ రెడ్డి, భవనం మధుసూదన్‌రెడ్డి, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, వై.అమరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరిలో ఆరోగ్యకరమైన సమయం కాన్పుల మధ్య దూరం తల్లి బిడ్డల శ్రేయస్కరంలి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ మల్లెల వందన మాట్లాడారు. ప్రతి సంవత్సరం జులై 11వ తేదిన ప్రపంచ జనాభా దినోత్సవం పాటిస్తారని నానాటికీ పెరిగిపోతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందినీ తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తీ గత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలినీ, చూసించారు.ఈ కార్యక్రమంలో సి ఎచ్ ఓ మాలోతు బిచ్చు నాయక్,సూపర్ వైజర్ స్వరూప కుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు సమత రాణి, మణికంఠ రాజ్, శిరీష,నర్సిహ్మారెడ్డి, విజయ్, శ్రీలత,రమాదేవి,వెంకటమ్మ రజిత,మాధవ,ఝాన్సీ,రజని, సంధ్యారాణి, దనమ్మ, పాల్గొన్నారు.